# పయనం

Path Breaking Journey



కేశవ

# పయనం

*A Path Breaking Journey*

కేశవ . దాసు

# పయనం

*A Path Breaking Journey*

ప్రచురణ : **2015**

© రచయిత

మూల్యం : **70/-**

# రచయిత మాట

మన పురానాలు, సాంప్రదాయాలు “కార్యేషుదాసి, కరణేషు మంత్రి, బోజ్యేషుమాత, శయనేషు రంభ అని స్త్రీ యొక్క గొప్పతనం గురించి, స్త్రీ లేనిదే జననం లేదు, స్త్రీ లేనిదే గమనం లేదు, స్త్రీ లేనిదే జీవితం లేదు, స్త్రీ లేనిదే సృష్టి లేదు అని వాళ్ళ ప్రాముఖ్యత గురించి, స్త్రీలను ఎలా గౌరవించాలో వాళ్ళకి ఎలా అండగా ఉండాలో అని యుగయుగాలుగా ప్రపంచానికి చెబితే.

ఇప్పుడు ఈ కలియుగంలో మాత్రం ఆపురాణాలు చెప్పిన నీతి సూక్తులను మరిచిపోయి స్త్రీలను భానిసలుగా, బలహీనవారిలాగా పరిగనించి వాళ్ళమీద దాడులు చేస్తున్నారు. ప్రేమపేరుతో వాళ్ళ జీవితాలతో ఆడుకొంటున్నారు. వాళ్ళ మనసులను, శరీరాలను బాధపెడుతున్నారు. “దేవుడైనా పుట్టాలంటే స్త్రీ కడుపు నుంచే” రావలని తెలిసిన అది పవిత్రమైన చోటు అని తెలిసిన ఆ కడుపుమీదే తన్ను తున్నారు. ఆ పవిత్రమైన చోటునే గాయపరుస్తున్నారు. దేవుడు మగవాళ్ళని ఆడవాళ్ళ కంటే బలంగా పుట్టించింది వాళ్ళకి అండగా ఉంటారని గాని వాళ్ళని బలవంతం చేయడానికి కాదు. సమాజంలో తప్పులు ఒప్పులు రెండూ ఉన్నాయి. అలా సమాజంలో తప్పు వల్ల ఒక స్త్రీ జీవితం ఎలా నాశనం అయిందో మళ్ళీ అదే సమాజంలోని మంచి వల్ల ఎలా బాగుపడిందో చెప్పటమే ఈ **“పయనం”** కథ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కథ **“పయనం”** సమాజంలోని ఆడవాళ్ళని గౌరవించి వాళ్ళకి అండగా ఆసరగా ఉండే ప్రతిమనిషికి అంకితం.



మీ

కేశవ

# పయనం

ఆదివారం ఉదయం 10 గంటలకు ఒక ఇంటి గేట్ దగ్గర న్యూస్ జర్నలిస్ట్‌కి ఆ ఇంటి వాచ్‌మెన్ కి గొడవ జరుగుతోంది. అంతలో ఆ ఇంటి ఓనర్ "సుశీల" బయటకు వచ్చి "వాచ్‌మెన్ ఏంటీ ఆ గొడవ. పొద్దునే ఎవరితో గొడవ పడుతున్నావ్" అని అడిగింది.

"ఎవరో జర్నలిస్ట్ అంట అమ్మగారు లోపలికి పంపమని గొడవ చేస్తోంది" అని ఆ జర్నలిస్ట్‌ని అడ్డగిస్తూ సమాధానం ఇచ్చాడు.

"జర్నలిస్ట్ ఆ మన ఇంటికి ఎందుకు వచ్చారు" అని సుశీల అడిగే ప్రశ్న కంప్లీట్ చేయకముందే. ఆ జర్నలిస్ట్ "మేడమ్ నేను ఒక లీడింగ్ న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ ని నాపేరు "జాన్సీ", మీ ఇన్‌టర్వ్యూ కోసం వచ్చాను" అని తన దగ్గర ఉన్న ఐ.డి. కార్ట్ చూపించింది.

సుశీల వాచ్‌మెన్‌తో ఆ జర్నలిస్ట్‌ని లోపలికి పంపమని చెప్పింది.

"థ్యాంక్స్ మేడమ్" అని చెప్పి ఇంటి లోపలికి వచ్చింది జాన్సీ. లోపలికి వచ్చి మీ ఇల్లు చాలా బాగుంది మేడమ్ అని చెప్పి హాల్లో వున్న సోఫాలో కూర్చుంది.

సుశీల : మీరెందుకు వచ్చారు మా ఇంటికి

జాన్సీ : అదేంటి మేడమ్ మీకు బెస్ట్ ఫొటోగ్రాఫర్‌గా అవార్డు వచ్చిందిగా. అందుకు మిమ్మల్ని ఇంటర్వ్యూ చేయడానికి వచ్చాను.

సుశీల : సరే మీరు ఇక్కడే కూర్చొండి నేను వెళ్ళి మీ కోసం తాగటానికి ఏమైనా తెస్తాను.

జాన్సీ : ఇప్పుడు ఏమి వద్దులేండి.

సుశీల : అలా కాదు! ఇంటికి వచ్చిన వాళ్ళకి మర్యాద చేయటం నా బాధ్యత ఉండండి మీ కోసం టీ తెస్తాను.

జాన్సీ : సర్లేండి మీ ఇష్టం

సుశీల, జాన్సీకి టీ తేవటానికి కిచెన్ లోకి వెళ్ళింది. జాన్సీ ఏమో ఇల్లు అంతా మళ్ళీ చూడటం మొదలుపెట్టింది. అంతలో తనకి గోడ మీద పెట్టివున్న ఫోటోలు బాగా నచ్చాయి. సుశీల టీ తెచ్చి " ఇదిగో మీ టీ ఏంటి అలా చూస్తున్నారు. ఆ ఫోటోల వంక".

జాన్సీ : ఏమి లేదు మేడమ్ ఈ ఫోటోలు చాలా బాగున్నాయి. ఎంతో నాచురల్‌గా ఉన్నాయి. ఎక్కడ తీశారు మేడమ్ ఈ ఫోటోలు. ఈ ఫోటో లో ఉన్న పిల్లలను చూడండి ఎంత న్యాచురల్‌గా ఉన్నారో, ఫోటోస్‌లో ఉన్న బ్యాక్‌గ్రౌండ్‌ని చూస్తే ఇవి ఇప్పటి కాలంలో తీసినవిలాగాలేవు. ఇంకా చెప్పాలంటే ఇండియాలో తీసినవాటిలాలేవు.

సుశీల : నిజంగానా! కాని ఇవన్ని ఇండియాలో తీసినవే.

జాన్సీ : అవునా మేడమ్, ఈ ఫోలోలని చూస్తుంటే తెలుస్తోంది మన భారతదేశంలో ఎంతమంది ఆకలితో అలమటిస్తున్నారో అని. ఇవన్ని చూస్తుంటే చాలా న్యాచురల్‌గా అసలు నిజంగా ఇలాంటి పరిస్థితులు ఇండియాలో వున్నాయి అన్నట్లుగా ఉంది. ఎక్కడ తీసారు మేడమ్ ఈ ఫోటోస్.

సుశీల : ఇక్కడే మన హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో తీసా!

జాన్సీ : అవునా హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో ఎక్కడ!

సుశీల : బ్రోతల్స్ ఉండే ఏరియా ఉంది కదా! అక్కడ తీశా!

జాన్సీ : అవునా! అయిన పాపం బ్రోతల్స్ లైఫ్ ఇంకా వాళ్ళ పిల్లల లైఫ్ చాలా దారుణంగా ఉంటాయి సమాజంలో వాళ్ళకి సరైన గుర్తింపు మర్యాద ఉ ండవు. పాపం ఈ ఫోటోలో ఉన్న అమ్మాయిని చూడండి ఎలా చూస్తోందో.

జీవితం మీద ఎలాంటి ఆశలు లేకుండా రోజూ తినటానికి ఇంత అన్నం దొరికితే చాలు అన్నట్లుగా ఎలా చూస్తోందో. పాపం వాళ్ళ జీవితం చాలా నకరప్రాయంగా ఉంటుంది. అలాంటి జీవితాల నుండి బయటకి రావటం చాలా కష్టం. వాళ్ళు అంతే పాపం!.

సుశీల : జీవితం మీద ఆశ, కష్టపడి పైకి రావాలనే తపన!. చేయూత అందించే మనసు, మనుషులు ఉంటే ఎలాంటి వాళ్ళు అయిన, ఎలాంటి జీవితం అనుభవించే వాళ్ళు అయినా పైకి రావచ్చు, సమాజంలో గౌరవ మర్యాదలు సంపాదించుకోవచ్చు.

జాన్సీ : అవన్ని మాటలకే మేడమ్. ఎక్కడ కదురుతాయి. అదీ మన భారదేశంలో అస్సలు కుదరదు.

సుశీల : ఎందుకు కుదరదు?

జాన్సీ : ఎలా అవుతుంది మేడమ్. మీరే చూడండి ఇప్పుడు మీరు ఫోటో తీసిన అమ్మాయి జీవితంలో పైకి వస్తుందా! మన సమాజం ఆ అమ్మాయికి సహాయం చేస్తుందా! అసలు దగ్గరకు రానిస్తుందా!

సుశీల : ఎందుకు రానివ్వదు ఆ అమ్మాయికి సమాజంలోని మంచి సహాయం చేస్తే తప్పకుండా పైకి వస్తుంది.

జాన్సీ : నా బొంద మేడమ్ సమాజంలో మంచి అనేది కేవలం మాటలు చెప్పుకోవటానికే, ఎవరికి ఉపయోగపడటానికి కాదూ! చూడండి ఫోటోలో అమ్మాయి కచ్చితంగా అలాగే ఉండిపోతుంది రాబోయే కాలంలో కూడా!

సుశీల : లేదు ఆ అమ్మాయి పెరిగి పెద్దయ్యి. సమాజంలో మంచి పేరు తెచ్చుకొంది.

జాన్సీ : మీకు ఎలా తెలుసు!

సుశీల : నాకు ఎలా తెలుసుఅంటే!

జాన్సీ : చెప్పండి ఆ అమ్మాయి మీ స్నేహితురాలా! లేక మీకు తెలిసిన వాళ్ళా!

సుశీల : తెలిసిన వాళ్ళుకాదు! స్నేహితులు కాదూ! ఆ ఫోటోలో ఉన్న అమ్మాయి నేనే

జాన్సీ : మీరా!

సుశీల : అవును నేనే!

జాన్సీ : అంటే మీరు గతంలో బ్రోతల్ అ!

సుశీల : అవును నేను గతంలో బ్రోతల్‌గా ఉన్న. మా అమ్మకూడా బ్రోతల్. కాని ఒక మంచి మనిషి చేయూత వల్ల నేను నా గతాన్ని వదిలి, అనుకున్నది సాధించ గలిగాను. ఇలా మీ ముందు ధైర్యంగా, గర్వంగా నిలబడ్డాను.

జాన్సీ : అవునా! నాకు మీ పూర్వ జీవితం గురించి చెప్పరా!

సుశీల : ఏమి చెప్పిను. "ఇట్స్ ఏ లాంగ్ స్టోరీ!".

జాన్సీ : అసలు మీరు ఎవరు? మీ తల్లిదండ్రులు ఎవరూ? మీరు ఎందుకు బ్రోతల్‌గా అయ్యారు? మీ అమ్మగారు బ్రోతల్‌గా ఎందుకు అయ్యారు? అసలు మీరు ఇప్పుడు ఉంటున్న జీవితాన్ని సాధించటానికి ఎవరు హెల్ప్ చేశారు?

సుశీల : స్టాప్! స్టాప్! నువ్వు జర్నలిస్ట్ అని పించుకున్నావే! ప్రశ్నలు మీద ప్రశ్నలు అడుగుతున్నావ్.

జాన్సీ : అలా కాదూ మేడమ్! మీరు చెప్పండి మీ జీవితం గురించి ఎందుకంటే మీ జీవితం గురించి తెలుసుకుంటే ఎలా జీవితంలో పైకి రావాలో, కష్టాలు ఉన్న వాటిని ఎదుర్కొని ఎలా జీవితాన్ని గెలవాలో తెలుస్తుంది! ఇప్పటి యువతకి ముఖ్యంగా స్త్రీలకి చాలా ఉపయోగపడుతాయి.

సుశీల : సరే చెప్తాను వినండి మాది చిన్న కుటుంబం. నేనూ, తమ్ముడూ, అమ్మా, నాన్న అంతే. నేను ప్రతిరోజు పొద్దునే నిద్రలేచి చూడగానే మా ఇంట్లో ఎప్పుడు నలుగురు తాగుతూ కనబడేవారు.

రిపోర్టర్ జాన్సీ : “అదేంటి ప్రతిరోజు ఎందుకు తాగుతూ నలుగురు కనిపిస్తారు మీ ఇంట్లో” అని అశ్చర్యంగా ప్రశ్నించాంది.

మా ఇల్లు గడవటానికి మా అమ్మ ఇలా పొద్దున్నే సారా అమ్ముతుంది.

మరి మీ నాన్న ఎమి అనడా!

అయ్యో ఎందుకు అనడు “ఎందుకే ఇంత లేటుగా మందు సప్లై చేస్తున్నావ్” తొందరగా చేయలేవ! అని కసురుతాడు

అది కాదు అండి మీ అమ్మగారిని తిట్టరా అడ్డు చెప్పరా ఇలాంటి పని చేస్తునందుకు?

సరే మా నాన్నే సరిగ్గా ఉంటే మా కుటుంబానికి ఈ పరిస్థితి వచ్చేది కాదు.

అసలు మీ ఇంట్లో ఎంత మంది?

నేను అమ్మ, నాన్న, ఒక తమ్ముడూ!

మరి మీ తమ్ముడు ఏమి అనడా మీ నాన్నగారిని!

మా తమ్ముడు చిన్నవాడు పైగా ఎవరైనా మందుతాగి డబ్బులు ఇవ్వకుండా వెళ్ళిపోతే వాళ్ళతో గొడవ పడి, వాళ్ళ దగ్గర నుండి డబ్బులు వసూలు చేసుకొని వస్తాడు.

అసలు మీ నాన్న ఎందుకు ఇలా అయ్యారు!?

మేము పల్లెటూరిలో వుండే టప్పుడు మానాన్న చాలా మంచిగా ఉండేవాడు. రోజూ పొలానికి వెళ్ళి కష్టపడి పని చేసి ఇంటికి వచ్చేవాడు. ఎప్పుడూ సరదాగా మాతో సమయం గడిపేవాడు. అసలు చెడు అలవాట్లు ఏమీ లేవు. ఉన్నదాంట్లోనే సంతోషంగా ఉండేవాళ్ళం

మరి అలాంటి మీ నాన్న ఇలా ఎలా తయారు అయ్యాడు!?

మానాన్న తయారు అవ్వలేదు. ఆయనని అలా తయారు చేశారు.

అదేంటి మీ నాన్నను తయారు చేయటం ఏంటీ!?

మా ఊరిలో పొలం సరిగ్గా పండక, చిన్నకారు రైతులు, రోజువారి కూలీలు ఈ వ్యవసాయం ఇక మనం చేయలేము ఏదైన పట్నం వెళ్లి కూలీ పని చేసికుందాం అని అనుకొని ఎవరికి నచ్చిన, పట్నంకి వాళ్ళు వెళ్ళిపోయారు. మేము హైదరాబాద్‌కి వచ్చాము.

ఓల్డ్ సిటీ (పాతబస్తి)లో ఒక చోట ఇల్లు తీసుకున్నాము. మా నాన్న ఊరిలో చాలా చోట్ల పని కోసం తిరిగారు ఎవరూ పని ఇవ్వలేదు.

పని ఎందుకు ఇవ్వలేదు మీ నాన్నగారికి?

ఇక్కడ కూలీ పని ఇవ్వాలన్నా తెలిసిన వాళ్ళు ఉండాలి. యూనియన్‌లో మెంబర్ అయ్యిఉండాలి.

పోనీ మీనాన్న యూనియన్‌లో మెంబర్ అవ్వచ్చుకదా?

“ఆ అయ్యారు యూనియన్‌లో మెంబర్, కొంతకాలం మంచిగా పని చేసికొని ఇంటికి డబ్బు తెచ్చేవారు తరువాత తనకి చెడు స్నేహితుల పరిచయమయ్యారు. ఒక మనిషి చెడిపోవటానికి అయినా, బాగు పడటానికి అయినా స్నేహితుల పాత్ర చాలా ముఖ్యంగా ఉంటుంది. అలాగా మానాన్నకి కొంత మంది చెడు స్నేహితులు పరిచయమయ్యి తనకు అడ్డమైన అలవాట్లు అన్ని నేర్పించారు. తాగుడు, జర్దా, మత్తుమందులు అన్ని అలా మా నాన్న మానుంచి మంచితనం నుంచి దూరమయ్యి చెడు వ్యసనాలకి దగ్గరయ్యాడు.

మరి మీ అమ్మగారు ఏమి చేయలేదా?

ఎందుకు చేయలేదు మొదట కొన్ని రోజులు ఏడ్చింది, తరువాత అలవాట్లు మాన్పించాలని ప్రయత్నించింది.

మరి మీ నాన్న ఏం చేశారు!

ఏముంది అమ్మను నాలుగు తన్నేవాడు ఎప్పుడు మందు దుకాణంలోనే ఉండేవాడు ఇంట్లో డబ్బు మిగలనిచ్చేవాడు కాదు. ఎప్పుడు తాగుతూ తిరిగేవాడు ఎక్కడైనా పడిపోతే మేము అయన్ని వెత్తుక్కొని వెళ్ళి ఇంటికి తిరిగి తీసుకువచ్చే వాళ్ళం!

ఆయ్యో అలాగైతే మీ ఇల్లు గడవడం కూడా కష్ట మయ్యే దేమో కదా!

ఏమో కదా! ఎంటీ చాలా కష్టమయేయది గడవటానికి

మరి అప్పుడు ఇల్లు గడవటానికి ఏమి చేశారు?

ఏముంది నాన్నని ఇంట్లో పెట్టి, అమ్మ పనిలోకి వెళ్ళేది. మేము నాన్నని చూసుకుంటూ ఇంటి దగ్గర చిన్న చిన్న పనులు చేసుకునేవాళ్ళం.

ఓహో! మరి మీరు అందరూ చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు కదా! మరి ప్రాస్టిట్యూషన్‌లో కి ఎందుకు వచ్చారు?

మేము ప్రాస్టిట్యూషన్‌లోకి రాలేదు, దింపారు!

మిమ్మల్ని దింపటం ఏమిటి! ఎవరు దింపారు?

ఈ సమాజం, సమాజంలో ఉండే కొంతమంది గొప్ప మనుషులు.

సమాజమా, సమాజం ఏమి చేసింది! సమాజానికి మిమ్మల్ని వేశ్యవృత్తిలోకి దింపటానికి అవసరం ఏముంది?

సమాజానికి అవసరం ఏముందా! ఈ సమాజంలో ఒక ఒంటరి అడదానికి బతుకువుందా! అసలు ఒంటరి అడది కనిపిస్తే వదిలేస్తుందా! అలా సమాజంలోని కొంతమంది మగజాతి చేతులో చిక్కుకు పోయి ఎటు వెళ్ళాలో దారితోచక, ఏమి చేయలేక దిక్కుతోచని స్థితిలో మా అమ్మ ఈ మురికి (వేశ్యవృత్తిలోకి) రంగంలోకి దిగింది సారీ నెట్టివేయబడింది.

అసలు ఏమి జరిగింది. మీ అమ్మగారికి ఏమి అన్యాయం జరిగింది.?

మా అమ్మ, నాన్న పనిచేస్తున్న కన్‌స్ట్రక్షన్ కంపెనీలో కూలీగా చేరింది. నేను తమ్ముడు నాన్నని చూసుకుంటూ ఇంటి దగ్గరే చిన్న చిన్న పనులు చేసుకునేవాళ్ళం అమ్మ పొద్దునే పనికి వెళ్ళి రాత్రి ఇంటికి వచ్చేది. అమ్మ పని చేస్తున్న కన్‌స్ట్రక్షన్ కంపెనీలో కాంట్రాక్టర్ అమ్మ మీద హత్యాచారం చేయబోయాడు. అమ్మ తప్పించుకొని వచ్చి పోలీసులకి కంప్లేయింట్ చేసింది. కాని మన చుట్టం డబ్బు వున్న వాళ్ళ మాటలు ఎక్కువ వినటం అలవాటు చేసుకుంది కాబట్టి, కాంట్రాక్టర్

మాటలు విని కేస్ కొట్టేసింది మరుసటి రోజు నుంచి ఆ కంట్రాక్టర్ అమ్మను చిత్రహింస పెట్టేవాడు. ప్రతిరోజు బలవంతం చేసేవాడు. ఒకరోజు అమ్మను కూలీ డబ్బులు ఇస్తానని చెప్పి తన గదిలోకి తీసుకువెళ్ళి అత్యాచారం చేశాడు. అమ్మ తనకు జరిగిన అన్యాయం గురించి పోలీసులకి చెప్పటానికి వెళ్ళింది. తను ఇచ్చే కంప్లేయింట్ తీసుకోక పోగ, తను డబ్బులు ఇస్తేనే కేస్ తీసుకుంటాం అని లేకపోతే తీసుకోమని చెప్పారు. అప్పుడు అమ్మ ఆ పోలీసులు వంక చూసి. "ఇప్పటి దాకా డబ్బులు బతకటానికి అవసరం అనుకున్న, సరుకులు, తిండి, బట్టలు కొనటానికి అవసరం అనుకున్న కాని న్యాయం, ధర్మం కొనటానికి కూడా అవసరం అని అనుకోలేదు అయ్యా! న్యాయం జరగటానకి కేవలం జరిగిన అన్యాయం, తప్పుచేసిన నేరస్తుడు ఉంటే చాలు అనుకున్న! కానీ వీటి కంటే ముఖ్యమైనది చాలా అవసరమైంది డబ్బు కావాలని అనుకోలేదు. డబ్బు ఉంటే తప్పును ఒప్పు చేయచ్చు, ఒప్పును తప్పుచేయచ్చు. మీ పోలీసులు అంటే జనంకి అండగా ఉండి నీతి, న్యాయం కాపాడతారు అని అనుకున్నా. కానీ అది తప్పు, పోలీసులు అంటే డబ్బువున్న వాళ్ళకి అండగా ఉంటారని. నీతి, న్యాయం ధర్మం డబ్బున్న వాళ్ళకి అనుగుణంగా మార్చుటానికి ఉన్నవాళ్ళని తెలుసుకోలేపోయాను మీ పోలీసులకి గవర్నమెంటు వాళ్ళు డబ్బు ఇస్తున్నారు కదా! ఇంక నీతిని, న్యాయాన్ని ఎందుకు అమ్ముతున్నారు. ఇలా చేసి డబ్బు సంపాదించే మీకంటే వ్యభిచారులు చాలా మంచి వాళ్ళు సార్! వాళ్ళు కేవలం వాళ్ళ శరీరం అమ్ముకుంటారు, దాని మీద వచ్చిన డబ్బుతో జీవితం సాగిస్తుంటారు. వారి దగ్గరకి ఎవరు వచ్చిన సుఖపెట్టి పంపుతుంటారు. చివరికి ఎవరైన వ్యభిచారులు దగ్గరకి వెళ్తె సుఖం దొరుకుతుంది అని నమ్మకం సంపాదించుకున్నారు. కాని మీ పోలీసులు జనాల దగ్గర నుండి డబ్బులు లాక్కుని జీవిస్తున్నారు, జనాలకి మీ దగ్గరకి వస్తే న్యాయం జరగదని తెలిసేలా చేస్తున్నారు. న్యాయం మాట సరేసరి తిరిగి వాళ్ళమీద కేస్ వేస్తారేమో అనే భయం కలిగిస్తున్నారు. ఇలాంటి బతుకు బతికే కన్నా చనిపోవటం మంచిది" అని ఏడుస్తూ చెప్పింది.

ఆ మాటలు విన్న పోలీసులు, తనని చితకకొట్టి, ఒకరి తరువాత ఒకరు అత్యాచారం చేశారు. ఎక్కడైతే స్త్రీకి రక్షణ కల్పిస్తామ్మని చెప్పారో ఎక్కడైతే ప్రజలకి న్యాయం జరుగుతుంది అని అంటారో! అక్కడే ఒక స్త్రీకి అన్యాయం జరిగింది. అన్యాము చేసినది కూడా న్యాయం కాపాడుతానని ప్రమాణం చేసిన వాళ్ళే ఇలాంటి దారుణ మైన పరిస్థితి ఏ స్త్రీకి రాకూడదూ.

ఈ మాటలు విన్న రిపోర్టర్ మరి తరువాత మీ అమ్మగారు ఏమి చేశారు!?

ఆ రాత్రి పోలీసు జీప్ మా ఇంటికి వచ్చి ఆగింది. అమ్మని ఇంటి గుమ్మం ముందు వదిలేసి వెళ్ళింది. నేను తమ్ముడు అమ్మను చూసి ఇంటి లోపలకి తీసుకువెళ్ళాం నాన్న తాగేసి ఉండటం వల్ల పడుకుండిపోయాడు. నాకూ తమ్ముడికి ఏమి చేయాలో అర్థం కాక ఇంటి పక్కన వాళ్ళని పిలిచి అమ్మను హాస్పిటల్‌కి తీసుకవెళ్ళాం అక్కడ కొన్ని రోజులు ఉంచిన తరువాత అమ్మను ఇంటికి తీసుకువచ్చా. అమ్మ కొంత కోలుకోనగానే మళ్ళీ పనిలోకి వెళ్ళింది. అక్కడ జనాలు అమ్మని సూటిపోటీ మాటలతో చంపటం మొదలు పెట్టారు. ఈ సమాజం గాయం చేసిన వాళ్ళని వదిలేసి గాయపడిన వాళ్ళని అనరాని మాటలు అనడం బాగా అలవాటు కద! అలా మా అమ్మను రోజు ఏదో ఒక మాటలతో ఏడ్పించేవారు. మా అమ్మ రోజు ఇంటికి వచ్చి ఏడుస్తూ ఉండేది. ఒకరోజు ఈ సూటి పోటీ మాటలను తట్టుకోలేక చనిపోదాం అనుకొని ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. నేను తమ్ముడూ అమ్మకోసం ఎదురుచూస్తు ఇంక రాకపోయే సరికి వెతకటం మొదలు పెట్టాం. చాలా సేపు వెతికిన తర్వాత ఇంటికి వచ్చి చూస్తే ఒక ఉత్తరం కనబడింది. అందులో “ఒరేయ్ ఈ లోకం మనలాంటి వాళ్ళ కోసం కాదురా! డబ్బున్న వాళ్ళ కోసం. మంచితనానికి ఇక్కడ చోటులేదు. ఇక్కడ ప్రతి ఒక్కరు తను బతకటానికి ఎదుటి వారిని తొక్కటమో లేక చంపటమో చేస్తున్నారు ఈ లోకంలో మనుషుల మనసులు ఇరుకు అయ్యాయి, కలిషితమైయ్యాయి. ఇలాంటి ఈ పాపపులోకం నుంచి నేను బయటపడాలను కుంటున్నా! నేను చేసేది తప్పో, ఒప్పో నాకు తెలియదు. కానీ తప్పుఏమైనా

ఉంటే నన్ను క్షమించండి వచ్చే జన్మఅంటూ ఉంటే మీ బిడ్డగా పుట్టి మీ ఋణం తీర్చుకుంటా. ఇప్పటి ఈ చేతకాని సమాజంలో చేతకాని, బతకలేని తల్లిని క్షమించండి” అని వ్రాసి ఉంది. ఆ ఉత్తరం చదివిన తరువాత నేనూ, తమ్ముడు తెలిసిన చోట్లన్ని వెళ్ళి వెతికాం. ఎక్కడా అమ్మ జాడ దొరకలేదు ఎడ్చుకుంటూ ఇ,టికి తిరిగి వచ్చాం. ఏడుస్తూనే తెలియకుండా పడుకుండి పోయాం. తెల్లారింది ఇంటి బయటకి వచ్చి చూశాం మా ఇంటి పక్కవాళ్ళు అందరూ మా దగ్గరకి వచ్చి “మీ అమ్మ వ్యభిచారి అంటగా! రోజుకు ఎవరో ఒకడు మగాడు కావాలంటగా, మొగుడు చేతకాని వాడైతే పెళ్ళాం వ్యభిచారే అవుతుంది!” ఇలా రకరకాల మాటలు అనటం మొదలుపెట్టారు. నాకూ తమ్ముడికి ఏమి అర్థం కాక గట్టిగా అడిగాం అసలు మీరు ఏమి అంటున్నారు మా అమ్మగురించి మీకు ఏమి తెలుసు? ఎందుకు మా అమ్మని వ్యభిచారి అంటున్నారు? అని గట్టిగా ప్రశ్నించాం. అప్పుడు జనాలు మేము కాదు అనేది ఈ పేపరు అంటోంది మీ అమ్మ వ్యభిచారి అని, ఆత్రుతగా ఆ పేపరు చూశాం. అందులో “కాచీగూడలో పోలీసుల రైడ్ వ్యభిచారులను పట్టుకున్న వైనం” అని వుంది. ఆ హెడ్‌లైన్ కిందన పట్టుబడిన వ్యభిచారులు అని ఫోటో వేశారు అందులో అమ్మఉంది. అది చూసి షాక్ అయ్యాం తరువాత అమ్మ బతికే వుంది అని ఆనంద పడ్డాం. అందరికి మా అమ్మ బతికే వుంది అని చెప్పాం. అందరూ ఇలాంటి తల్లి బతికివున్న ఒక్కటే చనిపోయిన ఒక్కటే అని చెప్పి వెళ్ళిపోయారు. కొంత సమయం అయిన తరువాత అమ్మ ఇంటికి తిరిగి వచ్చింది. నేను తమ్ముడు అమ్మను పట్టుకుని ఏడిచాం. అమ్మ మమ్మల్ని చూస్తు అలా ఉండిపోయింది. ఏమి మాట్లాడకుండా. అమ్మను ఇంట్లోకి తీసుకువెళ్తు ఉండగా చుట్టు పక్క వాళ్ళ అడ్డుపడ్డారు. “మీరు ఇక్కడ ఉండ కూడదు. మీ అమ్మను తీసుకొని వేరే చోటకి వెళ్ళిపొండి” అని అన్నారు.

నేను “ఎందుకు వెళ్ళిపోవాలి. మేము ఎప్పటినుంచో ఇక్కడే ఉంటున్నాం. కాబట్టి ఇక్కడే ఉంటాం” అని ఎదిరించి అన్నాను. మీరు ఇక్కడ ఉండకూడదు. మీరు వెళతారా లేక మేమందరం కలసి మిమ్మల్ని వెళ్ళకొట్టమంటారా! అని అందరూ అరిచారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Payanam](http://kinige.com/book/Payanam)

* * *